# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి - 06 | సంచిక 74 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 5, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# అణగారిన ఉద్యమానికి.. ఆకాశమంత విజయం!

## మూడు పదుల ఉద్యమం చారిత్రాత్మక విజయం

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**
**ఆశయం నెరవేరింది**

- జాతి లక్ష్యం కోసం అమరులైన అమరవీరులకు ఉద్యమాభివందనాలు
- భారతదేశ చరిత్రలో లిఖించిన అక్షరాలతో నిలిచిపోనున్న ఎస్సీ వర్గీకరణ ప్రస్థానం
- మాట ఇచ్చి నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి స్పెషల్ థాంక్స్
- కమిటీ సభ్యులైన మంత్రుల మేలు మరువలేనిది
- అణిచివేత... అవమానమే ఆకాశమంత విజయాన్ని చేకూరేలా చేసింది
- చరిత్రలో నిలిచిపోయే రోజును చూసి ప్రపంచం గర్విస్తుంది : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్
(జై భీమ్ డెస్క్)

అణగారిన ఉద్యమ ఆశయం నెరవేరిందని డాక్టర్ బరిగెల శివ గర్వపడ్డారు.భారతదేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రం మంగళవారం అత్యవసర అసెంబ్లీ సమావేశం నిర్వహించి సుప్రీం కోర్ట్ ధర్మాసనమిచ్చిన ఎస్సీకుల వర్గీకరణ అంశం తీర్పును అమలుపరుస్తూ ఎస్సి వర్గీకరణను అసెంబ్లీ చట్టసభల్లో అమలుపరచడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోనుందన్నారు. మూడు పదుల ఉద్యమంలో అడ్డంకులు,అవరోధాలు, నిందలు,నిర్బంధాలు,కేసులు, జైలు జీవితాలు,ప్రాణత్యాగాలు నిరంతర పోరాటాలు చిరస్థాయిగా నిలిచిపోయే చారిత్రాత్మక విజయాన్ని అందించాయన్నారు.వాటన్నిటికీ ఒకే ఒక ఉద్యమ రథసారథి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమ సారథ్యం వహించి కొనసాగించడం గర్వంగా ఉందన్నారు.భారతదేశవ్యాప్తంగా అణగారిన వర్గాల ఆశయం కోసం దీర్ఘకాలిక ఉద్యమం కొనసాగించిన అంశంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం భారత దేశ చరిత్రలో నిలిచిపోనుందన్నారు. అలాంటి చరిత్ర కలిగిన ఉద్యమానికి ఊపిరి పోసి వర్గీకరణ ఉద్యమాన్ని అమలు పరచడంలో ఏకీకృత నిర్ణయానికై మంత్రుల కమిటీని వేసి అందులో ఉత్తంకుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్, సహాయ ప్రభుత్వ అధికారులతో కేవలం రెండు నెలలలో నివేదికను తెప్పించి లీగల్ అవరోధాలు రాకుండా రిటైర్డ్ ఉన్నత న్యాయమూర్తి విచారణలో కమిటీ నివేదికను పరిశీలింప చేసి ఐక్యమత్యంగా అసెంబ్లీలో ఆమోదానికి ప్రధాన అంశంగా తీర్మానించి కుల వర్గీకరణకు ముగింపు పలికిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అణగారిన ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఆశయం నెరవేరడం ఎస్సీ ఉపకులాల కండ్లల్లో ఉద్యమ స్ఫూర్తి, ఆనందభాష్పాలను వీక్షించగలమన్నారు. ప్రాణత్యాగాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలను కొనసాగించిన మాదిగ అమరవీరుల ఆశయాలు నెరవేరడం పట్ల

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సంపాదకీయం

## అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో వంచించిన కేజ్రీవాల్ !

అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజీ్రవాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజీ్రవాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢిల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దూరిందం టేనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢిల్లీ పీఠం పట్టుకుని గట్టిగా అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంతు సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్నిజస్వరూప తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజీ్రవాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటాడన్న భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకయీంగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువుతొ అరవింద్ కేజీ్రవాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచాలిచారు.. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిందటే అది కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజీ్రవాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజీ్రవాల్ వైపే మొగ్గు చూపారు. ఈ క్రమంలో పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించవచ్చని కేజ్రీవాల్‌కు అర్థం అయిపోయింది. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమకాడిని వదిలేశారు. తానే అవినీతికి కేంద్రంగా మారారు. తన పార్టీవారు, మంత్రులు పలువురు ఇందులో కూరుకుపోయారు. చివరకు లిక్కర్ కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృత మవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజీ్రవాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు తగిన కారణాలు కానరావడం లేదు. ఎందుకంటే అవినీతి వ్యవహారంతో కేజ్రీవాల్ ప్రతిభ మసకబారింది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తన ప్రతిష్ఠ దిగజారిపోయేలా చేసుకుంది. ఏ అవినీతి పునాదిగా ఆయన పార్టీ అవతరించిందో ఆ అవినీతే కాలనాగులా ఆయననే చుట్టుముట్టుకుంది. తనకంటూ విలాసవంతమైన భవంతిని నిర్మించుకోవడమే కాదు, ప్రభుత్వ పథకాల్లో కూడా వాటా కొట్టేయడం గురించి విజిలెన్స్ నివేదికల్లో బయటపడింది. మొహల్లా క్లినిక్‌లలో నకిలీ పేషంట్లను సృష్టించారని, జరగని వైద్య పరీక్షలను జరిగినట్లు చూపించారని, నాణ్యత లేని మందులు సరఫరా చేశారని ఈ నివేదికలు వెల్లడించాయి. ఒకప్పుడు ఎలాంటి మచ్చాలేని ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి పాఠాలు వంటబట్టించుకుంది. అణగారిన వర్గాల నుంచి అవతరించిన పార్టీలకు కూడా అవినీతి చెదలు పట్టడం రాజకీయంగా దురదృష్టం. తెలంగాణ సాధనలో కెసిఆర్ ఎంతగానో పోరాడినా అవినీతి ఇప్పుడు ఆయన పార్టీని కూడా మింగేసింది. జగన్ అవినీతి రాజకీయాలు కూడా ఎపిలో వైసిపిని ముంచాయి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఆశ్చర్యానికి గురిచేయదనే చెప్పాలి.

## చైనా సుంకాలపై దీటుగా స్పందించిన చైనా

### డబ్ల్యుటిఒ నిబంధనలు ఉల్లంఘించడమేనని వ్యాఖ్య

**బీజింగ్,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల వస్తువులపై దిగుమతి సుంకాలను విధిస్తూ వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా అధిక టారిఫ్‌లను విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఒ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ చర్య అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా చైనా, అమెరికాల మధ్య నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని తెలిపింది. చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10శాతం సుంకాలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. యాంటీ ట్రస్ట్ చట్టాలను ఉల్లంఘిస్తోందనే అనుమానంతో అమెరికా టెక్ సంస్థ గూగుల్‌పైనా దర్యాప్తు చేపట్టినట్లు చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ మంగళవారం పేర్కొంది. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి వచ్చిన కొద్ది నిమిషాల తర్వాత చైనా ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

# అణగారిన ఉద్యమానికి ఆకాశమంత విజయం









మొదటి పేజీ తరువాయి

ఎంతో గర్వంగా ఉందన్నారు. 30 సంవత్సరాలలో రాజకీయ ఒత్తిళ్లు రాజకీయ ఒడిదుడుకులు రాజకీయ ప్రలోభాలు,రాజకీయ నిర్బంధాలు అక్రమ కేసులు,జైలు జీవితాలు మరణకరమైన బెదిరింపులు మందకృష్ణను ఒంటరి వాడిని చేసి చిత్రహింసలకు గురిచేస్తున్నప్పటికిని ప్రాణాంతకమైన చిత్రవదను భరించాడే తప్ప ఉద్యమాన్ని వీడనాడలేదన్నారు.ఏ చరిత్ర చూసిన ఏముంది గర్వకారణం అని చెప్పుకునే భారత దేశ ప్రముఖమైన అంశాలలో చరిత్ర అంటే ఇదేరా బాబు అంటూ విజయాన్ని అందించిన ఉద్యమ స్ఫూర్తి దాతకు మరొక్కసారి ధన్యవాదాలు తెలిపారు. భారతదేశమంతా ఒక్కసారిగా తెలంగాణలోని అత్యవసర అసెంబ్లీ సమావేశాన్ని కోట్ల సంఖ్యలో ప్రజలు పరిశీలించడాన్ని ప్రపంచ చరిత్రగా గుర్తించాలన్నారు. ఎస్సీ కుల వర్గీకరణ ద్వారా నేటి నుండి విడిపోయిన ఆత్మీయ సోదరులందరం మనసులో ఎలాంటి విభేదాలు పెట్టుకోకుండా మనలో మనం కలిసి ఉండాలని తద్వారా సమాజానికి,దేశానికి ప్రపంచానికి ఐక్యమత్య సాంకేతం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కలిసుందాం అభివృద్ధి చెందుదాం మనలో సామర్థ్యాన్ని అణిచివేసుకోకుండా ప్రభావితమైన సమాజాన్ని నిర్మించడంలో మన వంతు పాత్రను పోషిద్దామని సూచించారు.ఉద్యమం ముగిసింది ఉపాధి పిలుస్తుందంటూ మాల మాదిగ సోదరులలో అనగారిన పేద బిడ్డల కోసం అహర్నిశలు కష్టపడి కులాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఇరువర్గాల ముఖ్యుల చేతుల్లో ప్రధాన నాయకుల చేతుల్లో, ప్రధాన ఉద్యమకారుల చేతుల్లో మంత్రుల చేతుల్లో శాసనసభ్యుల చేతుల్లో కలదన్నారు.ఒకవైపు వర్గీకరణ ఉద్యమం మరోవైపు పరిరక్షణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున కొనసాగించిన మాల,మాదిగ సోదరులు గెలుపోటంలంటూ విభాగించుకోకుండా కలిసిమెలిసి జీవించాలని కోరినారు.సీఎం రేవంత్ రెడ్డి గుండె ధైర్యానికి చెరగని ముద్ర వేసుకున్నాడని దానికి నిదర్శనంగా ఆరు నెలల పాటు రాష్ట్రంలో సంభవిస్తున్న రాజకీయ ఒత్తిళ్ళను అధిగమిస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కృతజ్ఞతలు తెలిపారు.వర్గీకరణ కలను నెరవేర్చిన సీఎం ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రదాత ఉద్యమ రథసారథి మందకృష్ణ మాదిగ కృషిని ఫలింపజేసేలా సంపూర్ణ మద్దతు ఇచ్చి కుల వర్గీకరణను ఆమోదింప చేయడం కోసం ప్రత్యేక అసెంబ్లీ సభ ఏర్పాటు చేశారన్నారు.అసెంబ్లీ చరిత్రలో అత్యంత విలువైన రోజులలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మొదటిది కాగా,ఎస్సీ కుల వర్గీకరణ రెండవదిగా నిలిచిపోయే ఆస్కారం ఉందన్నారు.సాధారణ ఉద్యమం సాహసంతో మొదలై చరిత్ర సృష్టించిందని దానిని రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు సమాన దృష్టితో అభిమానించారన్నారు. ఎస్సీ కుల వర్గీకరణ ఉద్యమంలో కళాకారుల పాత్ర అత్యంత విలువైనదని గలమెత్తిన ప్రతి గొంతుకను గానమెత్తిన ప్రతి గొంతుకను చరిత్ర మరువదన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కాంగ్రెస్ పార్టీ గొప్పతనమని అభినందించారు. వర్గీకరణకు సంపూర్ణ మద్దతుగా నిలిచి నివేదికను సిద్ధపరచిన మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు. వర్గీకరణ ఫలాల అమలుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత తీసుకురావాలని కోరినారు. ఎమ్మార్పీఎస్ నిజాయితీ కలిగిన ఉద్యమంతో చరిత్రే మరొక చరిత్ర రాసుకుందని అభివర్ణించారు.

**అభాగారిన ఉద్యమానికి ఆసర దొరికింది.**

అణగారిన ఉద్యమానికి ఆసరెక్కడా....ప్రధాన శీర్షికతో జై భీమ్ సంస్థ అధినేతగా నా మనసులోని భావాలను సమాజానికి వ్యక్తపరచగా అట్టి సంపాదకీయానికి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే కమిటీ నిర్వహించి ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నివేదికను సిద్ధపరచడం నా జీవితంలో మరచిపోలేని అద్భుతం అన్నారు. జై భీమ్ సంస్థ నిర్మాణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం దాగున్నదని అణగారిన వర్గాలలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వాల సహాయం అందాలన్నదే ముఖ్య ఉద్దేశంతో నేను పడ్డ ప్రయాస వృధా కాలేదన్నారు.మందకృష్ణ లాంటి ఉద్యమ నేత మళ్లీ పుడతాడాని నేను రాసిన వ్యాసంలో తనపై గౌరవాన్ని వ్యక్తిగతంగా సంబోధించడంలో నాకు నేనే గర్వపడ్డాను అన్నారు. ఎమ్మార్పీఎస్ లాంటి ఉద్యమాన్ని అంటిపెట్టుకొని జీవించడంలో కేవలం నిజాయితీని మాత్రమే పరిగణలోనికి తీసుకున్నామన్నారు.పత్రిక మీడియా యజమానిగా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయాన్ని చేకూర్చబడే విధంగా సహకరించగలమని ఒకరికి మేలు చేయడం మరొకరికి కీడు చేయడం జై భీమ్ సంస్థ యజమానిగా ఎప్పుడూ తలపెట్టమన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం అణిచివేయబడుతున్నందునే అండగా నిలిచామని అందులో ఎలాంటి రాగద్వేషాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా నిలవకపోతే వర్గీకరణ సాధ్యమయ్యేది కాదని పేర్కొన్నారు.నాపై ఎన్నో దాడులు ఎన్నో విమర్శలు ఎన్నో వ్యతిరేక పత్రిక కథనాలు మానసిక దాడులు పురికొల్పబడినప్పటికీ నా కలం కులం కోసం కాదని నా కలం వ్యవస్థ నిర్మాణ కోసం అంటూ నేడు ఫలించిన ఎస్సీ వర్గీకరణ నిజాయితీ బయలుపరిచిందన్నారు. నిజాయితీ గలిగిన సమస్యల పట్ల పోరాడడంలో వ్యక్తుల ప్రభావం అధికారుల ప్రభావం నాయకుల ప్రభావం మంత్రుల ప్రభావాన్ని ఎట్టి పరిస్థితుల్లో పరిగణలోనికి తీసుకోబోమని వాటిని పట్టించుకోబోమని స్పష్టంచేశారు. జై భీమ్ నినాదం జై భీమ్ గుండెచప్పుడు పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చబడే విధంగా మాత్రమే పోరాటాలు కొనసాగిస్తాయని గుర్తుకుచేశారు. సమాజంలో గర్వంగా బ్రతకడం కోసం ఎంత కఠోరమైన ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటున్నామో సమాజం పసిగట్టకపోయినా పరవాలేదు గాని జై భీమ్ నినాదాన్ని గౌరవించాలని సూచించారు. భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో జై భీమ్ కార్యాలయాల కోసం ఆహ్వానం పలుకుతున్నారని దాని ద్వారా దేశవ్యాప్తంగా జై భీమ్ సంస్థల కార్యాలయాలు నిర్మాణం దాల్చబోతున్నాయని గర్వంగా చెప్పారు. సమాజ బాగోక కొరకు సహకరిస్తున్న పత్రిక టీవీ రంగాలను దళిత సామాజిక వర్గానికి చెందిన మేధావులు ఉద్యోగులు ప్రజాప్రతినిధులు సంపన్నులు పే బ్యాక్ టు ద సొసైటీ నిర్మాణంలో భాగస్తులు కావాలని మన ఆత్మ గౌరవాన్ని మనం కాపాడుకోవడంలో తలొగ్గద్దని సూచించారు. అందరి సమస్యల పట్ల పోరాడడంలో మేము ఎంత గర్వపడుతున్నామో జై భీమ్ సంస్థకు సహకరించడం వల్ల అంతే గర్వపడగలరని గుర్తుకుచేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి భావోద్వేగ పలుకులు..**

ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ప్రకటన సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్నారు.

సుప్రీం కోర్టు తీర్పు మేరకు వర్గీకరణకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

దళితులకు అన్ని రంగాల్లో అపార అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.

నేను 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా%ొ%నా రాజకీయ జీవితంలో నాకు ఆత్మసంతృప్తిని కలిగించిన రోజు ఇది%ొ

ఇలాంటి అవకాశం నాకు రావడం సంతోషం%ొ%చరిత్రపుటల్లో ఇది శాశ్వతంగా నిలిచిపోతుంది.

వర్గీకరణకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టింది.

అతి తక్కువ సమయంలో సంక్లిష్టమైన సమస్యకు పరిష్కారం చూపడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు.

ఆనాడు ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు అడ్జర్న్ మోషన్ అందిస్తే నన్ను సభ నుంచి బయటకు పంపించారు.

కానీ ఈనాడు సభా నాయకుడిగా వర్గీకరణ అమలుకుకు సభలో నిర్ణయం తీసుకుంటున్నాం

ఇది బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైంది.

రంగుల గోడలు.. అద్దాల మేడలు కాదు%ొ% చివరి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించాలన్న అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా మా ప్రభుత్వం పనిచేస్తోంది.

ఇందుకు సభ్యులందరి సహకారం ఉండాలని కోరుతున్నా

వర్గీకరణ అమలు రాష్ట్ర రెండవ ప్రధాన చరిత్ర. ముఖ్యమంత్రిగా నా బాధ్యత నెరవేర్చాను......

# అణిచివేయబడ్డ "ఉద్యమం" ఆదర్శమయ్యింది

30 సంవత్సరాల ఉద్యమం ముంగిట విజయం దాసోహమైంది.

కాంగ్రెస్ పార్టీ కఠినమైన నిబద్ధత వర్గీకరణతో బలపరచబడింది.

బడుగు భలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తాం.

ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయ దినోత్సవానికి నాంది పలికాం.

భవిష్యత్తులో సమస్యలు ఉత్పన్నం కాకుండా చట్టబద్ధత తీసుకొస్తాం.

ఒత్తిళ్లకు లొంగె ప్రభుత్వం కాదు ఓర్చుకొని పనిచేయాగల సమర్ధులం.

అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

బడుగు బలహీన వర్గాలు, దళితులు, మైనారిటీ వర్గాల్లో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు తెలంగాణ మంత్రివర్గం, శాసనసభ శాశ్వత పరిష్కారం చూపించడంలో ప్రాముఖ్యత కలిగిన ఫిబ్రవరి 4 వ తేదీని గుర్తు చేసుకోవడానికి ప్రతి ఏటా ఆరోజున "సామాజిక న్యాయ దినోత్సవం" గా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024), షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలకు శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు కీలక ప్రకటన చేశారు. తెలంగాణ చరిత్రలో ఫిబ్రవరి 4 వ తేదీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టాలని 4 ఫిబ్రవరి 2024 రోజున మంత్రివర్గంలో ఆమోదించుకున్న తర్వాత, సర్వే నివేదికను ఫిబ్రవరి 4 వ తేదీన తిరిగి మంత్రివర్గం ఆమోదించుకోవడం, అలాగే ఇదే రోజున ఎస్సీ ఉపకులాల్లో కీలకమైన ఏ, బీ, సీ కేటగిరీలుగా వర్గీకరణ చేసుకున్న నేపథ్యంలో ఫిబ్రవరి 4 వ తేదీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేసుకోవడానికి సామాజిక న్యాయ దినంగా నిర్వహించుకోవాలని చెప్పారు. బడుగు బలహీన, దళిత, మైనారిటీ వర్గాలకు దశాబ్దాల కాలం అపరిష్కృతంగా ఉన్న సమస్యకు మంత్రిమండలితో పాటు శాసనసభ శాశ్వత పరిష్కారం చూపించిన శుభదినం అయినందున ఫిబ్రవరి 4 న సామాజిక న్యాయ దినంగా పాటిస్తూ అందరం అందులో పాల్గొనాలి. ఈ రెండు అంశాలు కార్యాచరణలోకి రావడంలో మంత్రివర్గ సహచరులు, మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులు ఎంతో శ్రమించి కట్టుదిట్టమైన ప్రణాళికతో వాటికి ఒక చట్టబద్ధత కల్పించే కార్యక్రమాన్ని తీసుకొచ్చినందుకు వారందరికీ అభినందనలు. సభలో ఈ అంశాలపై స్పీకర్ తో పాటు చర్చలో పాల్గొన్న మంత్రివర్గ సహచరులతో పాటు ప్రతిపక్ష, అధికార సభ్యులకు ధన్యవాదాలు. సభ్యులందరూ విజ్ఞతను ప్రదర్శించి ఈ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపించారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం జీవోలు ఇవ్వడమే కాకుండా దీనికి చట్టంగా రూపకల్పన చేయాలనుకుంటున్నాం. భవిష్యత్తులో ఎవరూ దీన్ని మళ్లీ ప్రశ్నించకుండా అమలు చేసే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే చట్టబద్ధత కల్పించాలి. తొందరలోనే జీవోల రూపంలో చట్టం రూపంలో తీసుకొచ్చి ఇది సంపూర్ణంగా అమలు చేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని అనుకుంటున్నాం. ఈ సమస్య పరిష్కారానికి జరిగిన పోరాటంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. వారందరికీ నివాళులు అర్పిస్తున్నా. వారి త్యాగం వృధా పోదు. వారు ఏ లక్ష్యం కోసమైతే కొట్లాడారో అది నెరవేర్చే విధానాన్ని అమలు చేస్తున్నాం. ఈ ప్రభుత్వం కచ్చితంగా ప్రజల అభిప్రాయాలకు తొలి ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్రంలో అమలు చేయడమే కాకుండా దేశంలో జనాభా లెక్కలు సమయంలో అందులో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తెస్తాం. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుంది. బలహీన వర్గాలకు సంబంధించిన కులగణన విషయంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో మాల మాదిగ ఉపకులాల వర్గీకరణ అమలు చేయడానికి అవసరమైన సహకారాన్ని అందిస్తాం.



## కేయులో పిహెచ్.డి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ సైన్సు విభాగాలలో పి.హెచ్.డి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్టు సైన్సు విభాగాల డీన్ ఆచార్య జి.హనుమంతు అన్నారు. బోటనీ విభాగంలో 6, కెమిస్ట్రీ విభాగంలో 3, జియాలజి విభాగంలో 1, మ్యాథ్మేటిక్స్ 5, ఫిజిక్స్ 2, జూవాలజి విభాగంలో 11 ఖాళీలు ఉనట్టు అయన వెల్లడించారు, దరఖాస్తును వెబ్ సైట్ లో నుంచి డౌన్ లోడ్ చేసుకొని, విశ్వవిద్యాలయ డీన్ కార్యాలయంలో నియమిత ఫీజు చెల్లించి ఫిబ్రవరి 12వ తేది లోపు సబ్మిట్ చేయవచ్చు అని అయన వెల్లడించారు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు (www.kakatiya.ac.in) అని పేర్కొన్నారు.

## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

**వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్**

**మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు**

**వాషింగ్టన్,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

## ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

**వాటికి దూరంగా ఉండడమే మేలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్ధాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అధ్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి.

## నులిపురుగుల నివారణకు అందరము కృషి చేయాలి

**డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



మంగళవారం రోజున జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము గురించి వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో వైద్యాధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినది .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివ రావు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఫిబ్రవరి 10 మరియు మా అప్ డే ఫిబ్రవరి 17 ,2025న నిర్వహించనున్నట్లు తెలిపినారు .దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం జరిగినది. జిల్లాలో 1810 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో 181807 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. వారికి ఈ సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలని, ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని కోరినారు. పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎన్జీవోస్ మొదలగువారు ప్రజలలో అవగాహన కల్పించాలని జాతీయ నులిపురుగుల కార్యక్రమమును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్, మోహన్ సింగ్ ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయకుమార్, డబ్ల్యూహెచ్ఓ సర్వేలెన్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతుల్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయి అభివృద్ధి సాధ్యం





**హన్మకొండ జిల్లా (హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధిని సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. మంగళవారం హసన్ పర్తి లోని టిటిడిసిలో డిఆర్డిఏ, ఎంపీడీవోలు కలిసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యత గల పనులు చేపట్టడం ద్వారా గ్రామ అవసరాలతో పాటు గ్రామ అభివృద్ధి సాధించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన ఆత్మీయభరోసా సర్వే కార్యక్రమం తక్కువ సమయంలో లక్ష్యాన్ని పూర్తి చేయడం అందుకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం 2.91 లక్షల పని దినాలను అధిగ మించి ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని కలెక్టర్ కోరారు. తక్కువ సమయం ఉన్నందున గ్రామాలలోని ప్రాధాన్యత అంశాలు పరిగణంలోకి తీసుకొని కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణం మున్నగు వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇతర పథకాల కంటే గ్రామ అభివృద్ధి ఎక్కువ సాధించుకోవడం జరుగుతుందని అందుకుగాను ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి మేన శ్రీను, అడిషనల్ పిడి శ్రీనువాస్, ఎంపీడీఓలు విజయ్ కుమార్, బాబు, కరుణాకర్ రెడ్డి, ఏపీఓలు విజయ లక్ష్మి, అనిత, రమేష్, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# జవాన్‌లకు సర్టిఫికేట్‌ల ప్రధానం చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

లెర్నింగ్ నిరంతరం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సు విభాగాదిపతి డాక్టర్ బి. రమ అధ్యక్షతన, విభాగ సెమినార్ హాల్ లో నిర్వహించిన రెండు వారాల ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ ఎక్సెల్ టూ పవర్ బిఐ. ఫర్ ఎన్.సి.సి. జవాన్ ల శిక్షణ కార్యక్రమ ముగింపు సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొని జవాన్ లను ఉద్దేశించి ప్రసంగిచారు. దేశ సైనికులను గౌరవిద్దాం, వారి త్యాగాలను మరువలేనివని, స్కిలింగ్, రీ స్కిల్లింగ్ అవసరం అన్నారు, శిక్షణ ద్వార పనిలో నేర్పు పెరుగుతుందిని, సైనికుల కార్యక్రమమాలలో కంప్యూటర్ టెక్నాలజీ వినియోగం పెరిగింది, ఎంత కంప్యూటర్ టెక్నాలజీ ఉన్నప్పటికీ, మానవ మేదస్సు అమోఘం అన్నారు, జీవిత పర్యంతం లెర్నింగ్ అవసరం, గౌరవ అతిది రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ మనం చేసే పనికి ట్రైనింగ్ కు అవినాభావ సంబంధం ఉంటుంది అన్నారు, మన బవిశ్యత్ అవసరాలను, టెక్నాలజీ పరంగా వచ్చే వాటిని ట్రైనింగ్ ద్వార అధిగమించవచ్చు అన్నారు, ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామాదురై మాట్లాడుతూ ట్రైనింగ్ ద్వార వాల్యూ అడిషన జరిగింది అన్నారు. సభ అధ్యక్షత వహించిన విభాగ అధిపతి డాక్టర్ బి. రమ మాట్లాడుతూ 2 వారాల శిక్షణ కార్యక్రమం లో బేసిక్ కంప్యూటర్, ఎక్సెల్, పవర్ బి. ఐ., ఎక్సెల్ మరియు ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ పై శిక్షణ ఇచ్చినట్టు, పరీక్షా నిర్వహించి గ్రేడింగ్ ఇచ్చినట్టు, ఉదయం 9.00 గంటల నుంచి 11.00 గంటల మధ్య థియరీ, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 5.00 గంటల మధ్య ప్రాక్టికల్ నిర్వహించినట్టు, ఎన్.సి.సి జవాన్ లు కంప్యూటర్ సైన్సు విభాగ విద్యార్థులకు మార్చ్ పాస్ట్, పరేడ్ నేర్పినట్టు, ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, డాక్టర్ మంజుల, డాక్టర్ రమేష్, డాక్టర్ నీలిమ, డాక్టర్ సలోని ఫాతిమా, డాక్టర్ పృథ్వీరాజ్ వివిధ అంశాల పై శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు, ఈ కార్యక్రమం లో జవాన్ లకు సర్టిఫికేట్ లు ప్రధానం చేసారు, కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య బి సురేష్ లాల్, ఎన్.సి.సి. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, డాక్టర్ మంజుల, డాక్టర్ రమేష్, డాక్టర్ నీలిమ, డాక్టర్ సలోని ఫాతిమా పాల్గొన్నారు.





# కార్పోరేట్స్ ఎన్‌డిఏ మిత్రపక్షాల అనుకూల బడ్జెట్

**సిపిఐ పోలిట్ బ్యూరోసభ్యులు. యం వెంకటరెడ్డి**

**వరంగల్, జై భీమ్ న్యూస్:**

ఇటివల పార్లమెంట్లో నిర్మలా సీతా రామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు ఎన్డీఏ దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అనుహలంగా ఉన్నదని ఎం సి పి ఐ పొలిటి బ్యూరో సభ్యులు మద్రెడ్డి వెంకటరెడ్డి అన్నారు ఎం సి పి ఐ తెలంగాణ రాష్ట్ర కమిటి సమావేశం కామ్రేడ్. పానుగంటీ నర్మయ్యగారి అధ్యక్షతన వరంగల్ నగరం అబ్బని కుంటలోని తెలంగాణ రైతు భవనం ఈ రోజు జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హజరైన వెంకట్ రెడ్డి మాట్లాడూతు కేంద్రంలో అదికారంలో ఉన్న బిజెపి దాని మిత్రపక్షాల ప్రభుత్యం మోడీ నాయకత్యలో పరిపాలన కొనసాగిస్తు కేంద్ర బడ్జెట్లో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలకు వారిని బలపరిచే ఆంధ్ర బీహార్ లాంటి రాష్ట్రాలకు మాత్రమే ప్రధాని అన్నట్లుగా వ్యవహరిస్తూ మిగితా రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమను చూపడం అనేది జాతీయ సమైక్య స్ఫూర్తికి రాజాంగస్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధమైన చర్యలన్నారు ఇది ఇలాగే కొనసాగితే బిజెపి హేతర పాలిత రాష్ట్రాల ప్రజలు మన స్వతంత్ర దేశంలోనే ద్వితీయ శ్రేణి పౌరులమా అనే అమనుమానం కలుగుతుందని అదే గనుక జరిగితే జాతీయ సమైక్య స్ఫూర్తికి విగాంతం కలుగుతుందని వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాని హెచ్చరించారు ఇప్పటికైనా బడ్జెటాను.సవరించి రైతులు కూలీలు కార్మికులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం దిశగా బడ్జెట్ ఉండాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఎం సి పి ఐ కేంద్ర కమిటీ సభ్యులు మోర్తాల చందర్రావు సింగతి సాంబయ్య. బాషా కార బాబు చంద్రశేఖర్ మాదం తిరుపతి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి మరియు బాషిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సమావేశంలో ముందుగా చతిస్గడ్ ఎన్ కౌంటర్లో మరణించిన వారి మృతికి సంతాపము తెలిపింది కృతజ్ఞతలతో మాదం తిరుపతి ఎం సి పి ఐ పార్టీ నాయకులు.




# సమగ్ర కులగణన సర్వేను వ్యతిరేకిస్తున్నాం



**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో జరిగిన సమగ్ర కులగణన సర్వే లో అవకతవకలు జరిగాయని ఈ సర్వేను నిరసిస్తూ తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద సర్వే ప్రతులను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు అనంతరం తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి నరేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే లో పారదర్శకత లేదు అని, బీసీ జనాభాను దాదాపు 21లక్షలు జనాభాను తక్కువ చేసి చూపించారని, అదే ఓసి అగ్రకులాల జనాభాను 15 లక్షలు గా ఎక్కువగా చూపించారని ఇదంతా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను కాపాడుకోవడమేనని, బీసీ విద్యార్థులకు అన్యాయం జరిగే సర్వే రిపోర్ట్ ను తక్షణమే పక్కన పెట్టాలని డిమాండ్ చేశారు.అదే విధంగా బీసీ లు 52 శాతం నుండి 46 శాతం తగ్గినట్టుగా చూపడం దారుణమని, 14 ఏండ్ల నుండి 50 నుండి 60 లక్షలు పెరిగిన జనాభాను కేవలం 20 లక్షలుగా చూపించారు, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో దశల వారిగా ఉద్యమాలు చేపడతామని తక్షణమే వాస్తవాలతో కూడిన సర్వేను బయటకు తీయాలని, అధికారులు చేసిన డాటా ఎంట్రీ లో తప్పిదాలు ఉన్నాయో గుర్తించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రమేష్, దక్షిణామూర్తి, క్రాంతి, జ్ఞానేశ్వర్, సురేష్, చందు, వెంకీ, శ్రీనివాస్, నాగరాజు, ప్రవీణ్, రాములు, అనిల్, అరుణ్, మణిశర్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర్వులు అందుకున్న ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య వై. వెంకయ్య



**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా ఆచార్య ఈసం నారాయణ ను ఒక సంవత్సర కాలానికి పొడిగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, ఆచార్య ఈసం నారాయణ ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు. కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి గా ఆచార్య వై. వెంకయ్య ను ఒక సంవత్సర కాలానికి పొడిగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేసారు, ఆచార్య వెంకయ్య ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

## తెలంగాణలో ఇటీవల చేపట్టిన కులగణనలో అవకతవకలు ప్రభుత్వం వెంటనే సరి చేయాలి

**వరిపల్లి అనిల్ కుమార్**

**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన కులగణన ప్రక్రియలో తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయి. కులగణనలో బీసీల యొక్క అసలైన జనాభా గణాంకాల్లో తప్పులు ఉన్నాయని మేము గమనిస్తున్నాం. ఈ గణనను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలని, అసలైన లెక్కలు బయట పెట్టాలనీ సోషల్ జస్టిస్ పార్టీ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీల జనాభా తగ్గించబడితే, రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి అవకాశాలు మరియు ఇది బీసీ వర్గాల హక్కులకు తీవ్ర నష్టం కల్గుతుంది. కాబట్టి, ఈ గణనలో జరిగిన తప్పుడు లెక్కలను ప్రభుత్వం వెంటనే సరిచేసి, నిజమైన గణాంకాలను విడుదల చేయాలీ.కులగణనలో జరిగిన తప్పిదాలను బహిర్గతం చేయాలి.నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి, తిరిగి గణన చేయాలి.అసలైన బీసీ జనాభా ప్రకారం ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి.ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే, బీసీ సామాజికవర్గాలతో కలిసి త్వరలోనే పెద్దఎత్తున ఆందోళన చేపట్టనున్నాం. ఈ పోరాటం బీసీల హక్కుల కోసం, సమాజానికి న్యాయం కోసం చేయబోతాం. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలి అని వరిపల్లి అనిల్ కుమార్ తెలియజేశారు.

## వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశం**




**వరంగల్, జై భీమ్ న్యూస్:**

రాబోయే వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్పీడీసీఎల్ ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అత్యవసర ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అందులో భాగంగా మహాత్మా గాంధీ ఆసుపత్రిలోని జనరేటర్ లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్ లో ఉంచుతూ సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యానువల్ నుండి ఆటో మోడ్ లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు దీనికితోడుగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు పర్యవేక్షకులు కిషోర్ పద్మావతి ఆర్ ఎం ఓలు మురళి వంశీ ప్రియ సత్యజిత్ రే తదితరులు పాల్గొన్నారు

## హర్యానా గవర్నర్‌గ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు రెండోవ డాక్టర్ సర్టిఫికెట్

**రాష్ట్ర సలహాదారి బేరి రామచందర్ యాదవ్ అధ్యక్షతన**

**వరంగల్, జై భీమ్ న్యూస్:**





హైదరాబాద్ రాంనగర్‌లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో హర్యానా గవర్నర్ బండార్ దత్తాత్రేయ చేతుల మీదుగా గ్లోబల్ అసోసియేషన్ జర్మనీ పీష్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ రెండవసారి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు మెడల్స్ వేస్తూ సర్టిఫికెట్ అందించి గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ సామాజిక సేవలో ని సౌత్ ఇండియా పాండిచ్చేరి పట్టణం షాన్బాగ్ హొటల్లో ఆగస్టు 24 న అందుకోవడం జరిగింది అని ఆ సంస్థ చైర్మన్ కి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలో నిరుపేదలకు వృద్ధులకు అనాధలకు సేవలు చేస్తున్నటువంటి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కరోనా విపత్కర పరిస్థితిల్లో రికార్డు తే కానీ దొక్కాడని నిరుపేదలకు దాదాపు 10వేల మందికి పైగా నిత్యవసర సరుకులు మాస్టర్స్ హొమియో సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ ఉచిత 15వేల మందికి ఉచిత హొమియో మందులు పంపిణీ చేశారు మరియు దాతల సహాయంతో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ హై క్యాంపులు మెడికల్ క్యాంపులు అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమాలు లాంటి ఎన్నో సేవలు చేసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ గొప్ప వ్యక్తి అని అన్నారు ఇంకా మరెన్నో సేవలు చేసి సామాజిక సేవలో ముందుకు పోవాలని కోరారని అన్నారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ బిసి కౌన్సిల్ నెంబర్ సంజన వేణి మహేంద్ర ఫోరం సంఘం వ్యవస్థాపకులు సౌధాని భూమా అన్న యాదవ్ బిసి సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు అందేలా కుమార్ యాదవ్ బెల్లంపల్లి నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు బోయిన తిరుపతి యాదవ్ మంచిర్యాల జిల్లా నాయకులు పాయవేణి మల్లేష్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సర్వేను వ్యతిరేకిస్తున్నాం





**హన్మకొండ జిల్లా (కేయూ) జై భీమ్ న్యూస్**

తెలంగాణలో జరిగిన సమగ్ర కులగణన సర్వేలో అవకతవకలు జరిగాయని ఈ సర్వేను నిరసిస్తూ తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద సర్వే ప్రతులను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు అనంతరం తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి నరేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే లో పారదర్శకత లేదు అని, బీసీ జనాభాను దాదాపు 21లక్షలు జనాభాను తక్కువ చేసి చూపించారని, అదే ఓసి అగ్రకులాల జనాభాను 15 లక్షలుగా ఎక్కువగా చూపించారని ఇదంతా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను కాపాడుకోవడమేనని, బీసీ విద్యార్థులకు అన్యాయం జరిగే సర్వే రిపోర్ట్ ను తక్షణమే పక్కన పెట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బీసీలు 52 శాతం నుండి 46 శాతం తగ్గినట్టుగా చూపడం దారుణమని, 14 ఏండ్ల నుండి 50 నుండి 60 లక్షలు పెరిగిన జనాభాను కేవలం 20 లక్షలుగా చూపించారు, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో దశల వారిగా ఉద్యమాలు చేపడతామని తక్షణమే వాస్తవాలతో కూడిన సర్వేను బయటకు తీయాలని, అధికారులు చేసిన డాటా ఎంట్రీ లో తప్పిదాలు ఉన్నాయో గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, దక్షిణామూర్తి, క్రాంతి, జ్ఞానేశ్వర్, సురేష్, చందు, వెంకీ, శ్రీనివాస్, నాగరాజు, ప్రవీణ్, రాములు, అనిల్, అరుణ్, మణిశర్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న వేల గొంతులు - లక్షల డప్పులు

**దండోరా మహా ప్రదర్శనకై మాదిగ విద్యార్థుల సన్నాహక సదస్సు**

**యూనివర్సిటీ రెండవ గేట్ నుండి లైబ్రరీ వరకు డప్పు చప్పులతోర్యాలీ**

**ప్రో ఫార్మసీ డీన్ గాదె సమ్మయ్య**




**కేయూ క్యాంపస్ (జై భీమ్ న్యూస్)**

షెడ్యూల్డ్ కులాలలో రెండు కులాలు మాత్రమే రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నాయని, అన్ని ఉపకులాలు ఫలాలు అందుకుంటే వారికి న్యాయం చేకూర్చినట్లు అవుతుంది. ఈ రెండు కులాలు మాత్రమే రిజర్వేషన్ పొంది ఫలాలను అనుభవిస్తే మిగతా అన్ని ఉప కులాలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్ని కులాలకు సమానంగా రిజర్వేషన్ ఫలాలు అందాలని 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ఉప కులాలకు న్యాయం చేకూర్చే విధంగా జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ ఫలాలను అందరికీ అందే విధంగా చేశారు ప్రో ఫార్మసీ డీన్ గాదె సమ్మయ్య అని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు నుండి మెయిన్ లైబ్రరీ వరకు డప్పు చప్పులతో ఏం ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో ర్యాలీ తీయడం జరిగింది. పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్షల డప్పుల వెయ్యిల గొంతులా వేలాదిగా విద్యార్థులు సంకన డప్పుతో హైద్రాబాద్ కు వేలాది సంఖ్యలో తరలి రావాలని పిలుపు నివ్వడం జరిగింది. విశిష్ట అతిధులుగా పాల్గొన్న మంద కుమార్ బొడ్డు దయాకర్ మాదిగ కవి రచయిత మిట్టపల్లి సురేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ తక్షణ అమలు చేయాలని ఈ యొక్క ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీ నుండి అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు విద్యార్థులు భుజాన డప్పు వేసుకొని మాదిగల సంస్కృతిక సభకు తీసుకొని రావాలని ప్రపంచంలో అతిపెద్ద భారీ సంస్కృత మహా ప్రదర్శన లక్షల డప్పులతో రావాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ అన్ని విద్యార్థి సంఘాల నాయకులు మద్దతిస్తూ సంఘీభావంగా ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.. పుల్ల శ్రీనివాస్, డా.సంకినేని వెంకట్ మాదిగ, డా గజ్జల మల్లేష్, డా. మోహన్, డా.రాజ్ కుమార్, డా.సుధాకర్ మంద భాస్కర్, కుమ్మరి శ్రీనాథ్ మాదిగ విద్యార్థి సంఘాల నాయకులు మంద వీరస్వామి కన్నం సునీల్, బైరపాక ప్రశాంత్, ఒంటేర్ చక్రి ఎల్తూరి సాయి కళ్లపల్లి ప్రశాంత్, బొట్ల మనోహర్, కొమురయ్య, కేతపాక ప్రసాద్, కొలకట్ల సుమన్, శ్యామ్ బొక్క మొగిలి విద్యాలయా అన్ని విద్యార్థి సంఘాల నాయకులు మద్దతిస్తూ సంఘీభవంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

రాబోయే వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్పీడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అత్యవసర ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా మహాత్మా గాంధీ ఆసుపత్రిలోని జనరేటర్ లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్ లో ఉంచుతూ సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి, ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యానువల్ నుండి ఆటో మోడ్ లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికితోడుగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, పర్యవేక్షకులు కిషోర్, పద్మావతి, ఆర్ఎంఓలు మురళి, వంశీ ప్రియ, సత్యజిత్ రే, తదితరులు పాల్గొన్నారు.



# యధాతథంగా పాతపన్ను విధానం

**రద్దు చేసే ఆలోచన లేదన్ననిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే- బిజినెస్టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# కుంభమేళా మృతుల సంఖ్యను దాస్తున్నారు

**లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ విమర్శలు**

**దాయాల్సిన అవసరం లేదనన్న ఎంపి హేమమాలిని**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ఇటీవల తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి సంఖ్యను ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం దాచిపెడుతోందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం పార్లమెంటులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రభుత్వం నిరంతరం బడ్జెట్ గణాంకాలు ఇస్తూనే ఉంది. అదేవిధంగా.. మహాకుంభమేళా లో మరణించిన వారి గణాంకాలు సైతం ఇవ్వాలి. అక్కడి ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. కుంభమేళా నిర్వహణ బాధ్యతలు ఆర్మీకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, మందులు, ఆహారం, రవాణా వంటి అన్ని వివరాలను పార్లమెంటులో సమర్పించాలి. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిజాన్ని దాచిన వారిని శిక్షించాలని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. నేరం లేకుంటే ఆ గణాంకాలను ఎందుకు దాచారని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఆరోపణలపై మంగళవారం భాజపా ఎంపీ హేమమాలిని స్పందించారు. ఆ ఘటనను పెద్దదిగా చేసి చూపుతున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఆరోపణలను తోసిపుచ్చారు.'అసత్యాలు మాట్లాడటమే అఖిలేశ్ యాదవ్ పని. మేం కూడా కుంభమేళాను సందర్శించాం. కుంభమేళాకు ఎంతోమంది వస్తున్నారు.

# ఇల్లు కాలిపోయిన బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలి

**బిఎస్పి స్టేషన్ ఘనపూర్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ డిమాండ్**





**జనగం, జై భీమ్ న్యూస్:**

స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో తొడెంగల మల్లయ్య కృష్ణమూర్తి ఐలయ్య ముగ్గురి ఇల్లు పూర్తిగా కాలిపోయాయి వాళ్లకు ఉన్న ఇంట్లో ఉన్న ప్రతి ఒక వస్తువు విలువైనది కాలిపోయాయి ఇంట్లో ఉన్న 20 క్వింటాల బియ్యంతో సహా కాళీ బూడిదయ్యాయి విలువైన పత్రాలు కూడా కాలిపోవడం జరిగింది ప్రభుత్వం సంబంధించిన పత్రాలు కూడా అందజేసేలా చూడాలని అలాగే ప్రభుత్వం వారి కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ అందజేసి వాళ్లకు నష్టపరిహారం అందజేయవలసిందిగా వారికి నిత్యవసరాల కొరకు కలెక్టర్ నుండి ఎమ్మార్వో ద్వారా వాళ్లకు నిత్య అవసరాలకు వస్తువులు మరియు డబ్బులు ఇవ్వాలని బి ఎస్పి స్టేషన్గన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

# మార్చి నాటికి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు మార్చికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్ సుందరీకరణ పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను వేరే చోటకు త్వరగా మార్చాలని, మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ అధికారులు, కూడా అధికారులు పాల్గొన్నారు.

**సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్...**

అనంతరం సూరారం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భాగ్యలక్ష్మి, సరస్వతి మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ ఈ స్థలం యొక్క స్వభావాన్ని, గ్రూపుల ఆర్థిక పరిస్థితిని గ్రూప్ లీడర్లను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీను, రెడ్ కో డీఎం మహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ , సెర్ప్ డిపిఎం ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మండవ కృష్ణకుమారి

విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మండవ కృష్ణకుమారి ఎన్నికయ్యారు. ఛైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యురాలు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు 18 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ క్రమంలో నిర్వహించిన ఎన్నికలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిపి కృష్ణకుమారికి 15 మంది మద్దతు లభించింది. వైకాపా అభ్యర్థి ఓర్సు లక్ష్మికి కేవలం ముగ్గురే మద్దతు తెలిపారు. దీంతో ఛైర్‌పర్సన్‌గా కృష్ణకుమారి ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల ప్రత్యేకాధికారి, ఆర్డీవో బాలకృష్ణ ఆమెకు అందజేశారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా-13, తెదేపా-6, జనసేన-1 చొప్పున గెలిచారు. ఆ తర్వాత తెదేపా నుంచి ఒకరు వైకాపాలో చేరారు. ఛైర్‌పర్సన్‌గా వైకాపా నుంచి మండవ వరలక్ష్మి, వైస్‌ఛైర్‌పర్సన్‌గా మాడుగుల నాగరత్నం ఎంపికయ్యారు. ఆ తర్వాత వీరు చనిపోయారు. ప్రస్తుతం ఏడుగురు కౌన్సిలర్లు వైకాపాను వీడి తెదేపాలో చేరడంతో తెదేపా బలం 5 నుంచి 12కు పెరిగింది. జనసేనతో కలిపితే 13. ఎమ్మెల్యేతో కలిపి 14 ఓట్లు ఉన్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# మధురమైన ఘట్టం మరువలేనిది

**చరిత్ర తిరగరాసిన సీఎంను ఘనంగా సన్మానించిన మేధావి బృందం**
**ఉద్యమకారులే ఉద్యమ స్ఫూర్తిని గౌరవిస్తారు**
**డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఉద్యమకారుల ఉద్యమ స్ఫూర్తిని గౌరవించడంలో ఉద్యమ విలువలు కలిగిన నాయకులే సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని సకాలంలో సత్ఫలితాలను రాబట్టగలరని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు.ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేసి ఆమోదించడమే కాకుండా చట్టబద్ధతకు రూపకల్పన చేసి నిరూపిస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దామోదర రాజనర్సింహ, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు,దళిత మేధావులు, జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్, బరిగెల శివ. రానున్న కాలంలో అన్ని సామాజిక వర్గ ప్రజలకు సరైన మేలు చేకూర్చబడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతిగా ధైర్యాన్నిస్తూ నిలబడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# మూడు శాసనసభా కమిటీలకు చైర్మన్ల నియామకం

**ఉత్తర్వులు జారీచేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**అమరావతి,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

ఏపీ శాసన వ్యవస్థలో ఫైనాన్షియల్ కమిటీలను నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీల ఛైర్మన్‌లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్‌గా కూన రవికుమార్, అంచనాల కమిటీ ఛైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరరావు నియామకాన్ని ఆమోదిస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మూడు ÷నాన్షియల్ కమిటీలకు ఛైర్మన్‌లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. ÷నాన్షియల్ కమిటీల నియామకం పూర్తైనట్టు స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 175 మంది శాసనసభ్యుల నుంచి 9 మంది చొప్పున, 58 మంది శాసనమండలి సభ్యుల నుంచి ముగ్గురు చొప్పున మూడు కమిటీల్లో నియమించారు.

# దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు రావాలి

**కర్నాటక విజయపురికి విమానప్రయాణాలు సాగించండి**
**రాజ్యసభలో ప్రశ్నించిన సుధామూర్తి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు ఏర్పాటు చేయాలన్న రాజ్యసభ ఎంపీ సుధామూర్తి, విజయపురకు విమానాలు ఎప్పుడు వస్తాయని రాజ్యసభలో ప్రశ్నించారు. రాజ్యసభలో సుధామూర్తి మాట్లాడుతూ.. 'కర్ణాటకలో ప్రముఖ టూరిస్ట్ స్పాట్ విజయపుర. పర్యాటకుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎయిర్ పోర్ట్ సిద్ధం చేశారు. దీనిపై కర్ణాటక ప్రభుత్వంతో నేను మాట్లాడాను. కేంద్ర ప్రభుత్వం తమకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ఈ సందర్భంగా ఓ విషయం అడుగుతున్నాను. విజయపురకు విమానాలు ఎప్పుడు ప్రారంభం కానున్నాయి. నేను ఎప్పుడు అడిగినా త్వరలోనే తెలుస్తుందని చెబుతున్నారు. ఈసారి అలా కాదు. కచ్చితంగా దీనిపై మాకు సమాధానం కావాలి. 54 సివిల్ ఏవియేషన్ కాలేజీలు ఉన్నాయి. 140 కోట్ల భారతీయులకు ఇది చాలా తక్కువ అని నా అభిప్రాయం. దేశ వ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో సివిల్ ఏవియేషన్ కాలేజీలు, కేంద్రాలు లేవు. దీనిపై కేంద్రం ఫోకస్ చేయాలి. ఇది మా రిక్వెస్ట్' అని సుధామూర్తి రాజ్యసభలో ప్రశ్న లేవనెత్తారు. సుధామూర్తి అడిగిన ప్రశ్నకు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి ఇచ్చిన సమాధానం అందర్నీ ఆకట్టుకుంటోంది. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఇది తిరుపతికి సంబంధించిన విషయం. అయితే సుధామూర్తిగారు విజయపుర పేరును ఇక్కడ ప్రస్తావించారు. విజయపురకు త్వరలోనే విమానాలు వస్తాయి. ఇదే ఏడాది అది అమలు చేస్తాం. కావాలంటే లిఖిత పూర్వకంగా మీకు సమాధానం ఇస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి దీనిని సాధ్యం చేస్తాం. సివిల్ ఏవియేషన్ కాలేజీలు 54 మాత్రమే ఉన్నాయి. అందులో పైలట్లతో పాటు మెయింటనెన్స్ ఇంజినర్లకు ట్రైనింగ్ ఇస్తారు. మరో 3 కాలేజీకు అప్రూవల్ వచ్చింది. మరో 9 ఏవియేషన్ కాలేజీల కోసం కేంద్రం చర్యలు ప్రారంభించింది. ప్రతి ఏడాది 1500కు పైగా పైలట్లు శిక్షణ తీసుకుంటున్నారు. దేశంలో మరికొన్ని కాలేజీలు అవసరం ఉంది కనుక ఎవరైనా ప్రైవేట్ సంస్థలు ఇందుకోసం ముందుకొస్తే కేంద్రం వారికి సహకారం అందిస్తుంది. వచ్చే 5 ఏళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. 10 ఏళ్లలో 100, 20 ఏళ్లలో 200 విమానాశ్రయాలు నిర్మించి విమాన సర్వీసులు అందించాలని కేంద్రం భావిస్తోంది. కానీ విమానాశ్రయాలతో పాటు అక్కడ పార్కింగ్, ఆ స్థాయిలో స్థలం సేకరణ లాంటి చాలా అంశాలు ఆలోచించాలి. మౌలిక సదుపాయాలు కల్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే సుధామూర్తి గారితో ప్రత్యేకంగా సమావేశమై వివరాలు ఇస్తాం. సెషన్స్ లో మరోసారి ఈ విషయం ప్రస్తావన అవసరం లేదని' రామ్మోహన్ నాయుడు ఎంపీ సుధామూర్తి అడిగిన ప్రశ్నకు ఇచ్చి సమాధానం అందర్నీ ఆకట్టుకుంటోంది.

# మంత్రివర్యా.. "మీ" మేలు మరువలేనిది









## మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపిన మేధావులు

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఎస్సీ వర్గీకరణ అమల్లో భాగంగా క్రియాశీలక పాత్ర పోషించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తన అత్యంత మేధాశక్తితో సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించడమే కాకుండా కమిటీ నివేదిక సిద్ధపాటును దగ్గరుండి చూసుకుంటూ అన్ని తానై అంతిమ ఫలితాన్ని అందించే విధంగా కృషి చేసిన మహనీయుల ముద్దుబిడ్డ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మేలు జన్మజన్మలు గుర్తుండిపోతాయి. సీఎం రేవంత్ రెడ్డికి నమ్మిన మంత్రిగా ఇటు ఉత్తంకుమార్ రెడ్డి అటు పొన్నం ప్రభాకర్ కమిటీ సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ ఎస్సీ వర్గీకరణ నివేదికను అత్యంత పకడ్బందీగా సిద్ధపరచడంలో దామోదరుని పాత్ర ధారాళంగావుంది.అసెంబ్లీ సమావేశానంతరం జై భీమ్ సంస్థ అధినేత డాక్టర్ బరిగెల శివ ఆధ్వర్యంలో అలానే ఓయూ ప్రొఫెసర్ గడ్డం మల్లేష్ ,ఎస్సీ వర్గీకరణ డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో కలిసి మంత్రికి అభినందనలు తెలుపుతూ ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచినందుకు కొనియాడారు.

# నేడు ప్రయాగ్‌రాజ్‌కు ప్రధాని

**త్రివేణి సంగమంలో స్నానం ఆచరించనున్న మోడీ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం పాల్గొనన్నారు. ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈమేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళ్తారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి దిల్లీ బయల్దేరుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోదీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ప్రధాని వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500 కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144 ఏళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35 కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.



# బంగారం ధరలకు రెక్కలు

**ట్రంపం నిర్ణయాలతో అంతర్జాతీయ ప్రభావం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(జై భీమ్ న్యూస్):**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లు ప్రకటించిన ట్రంప్ .. తదుపరి మెక్సికోకు మాత్రం విరామం కల్పించారు. అమెరికా వస్తువులపై పన్ను విధిస్తామని కెనడా ప్రకటించగా, చైనా కూడా ప్రతిస్పందించనున్న నేపథ్యంలో సోమవారం అమెరికా సహా ప్రపంచవ్యాప్త స్టాక్‌మార్కెట్లు నష్టపోయాయి. అనిశ్చితి పరిస్థితుల్లో ఆర్థికంగా భరోసా ఇచ్చే పసిడిపైకి పెట్టుబడులు మళ్లడంతో అంతర్జాతీయ విపణిలో పుత్తడి ధర కొండెక్కింది. డాలర్ విలువ రూ.87.11కు చేరినందున, దేశీయంగా బంగారం ధర పెరుగుదల మరింత అధికంగా కనపడుతోంది. హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు/999 స్వచ్ఛత) బంగారం ధర తొలిసారిగా సోమవారం రూ.86,000ను తాకింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) ధర 2,829.57 డాలర్లకు చేరడం ఇందుకు నేపథ్యం. అయితే తదుపరి కొంత లాభాల స్వీకరణతో రాత్రి 11.30 గంటల సమయానికి ఔన్సు బంగారం ధర 2820 డాలర్లకు దిగి రావడంతో, హైదరాబాద్ బులియన్ విపణిలోనూ రూ.85,880 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది కూడా ఇప్పటివరకు బంగారానికి గరిష్ఠస్థాయే. జనవరి 30న తొలిసారిగా 10 గ్రా.మేలిమి బంగారం ధర రూ.84,000కు, మరుసటిరోజు రూ.85,000ను తాకగా, సోమవారం రూ.86,000కు చేరడంతో కొనుగోలుదార్లు బెంబేలెత్తుతున్నారు. కిలో వెండి ధర రూ.96,400 వద్ద ఉంది.



# విరాట్ వికెట్‌ను అలా తీయమని బస్సు డ్రైవర్ సలహా ఇచ్చారు

**రైల్వేస్ ప్లేయర్ హిమాన్షు సంఘ్వాన్**



గత కొంతకాలంగా పేలవ ఫామ్‌తో కొనసాగుతోన్న టీమ్‌ఇండియా స్టార్? క్రికెటర్ విరాట్ కోహ్లీ మునపటిలా మారేందుకు రంజీ బాట పట్టాడు. దేశవాళీ టోర్నీల్లో జోరు అందుకునేందుకు సుమారు 12 ఏళ్ల తర్వాత బరిలోకి దిగాడు. అయితే తాజాగా రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ జట్టు ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అయితే ఒకే ఒక్క ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీ మాత్రం ఆరు పరుగులకే ఔటయ్యాడు. రైల్వేస్ యంగ్? బౌలర్ హిమాన్షు సంఘ్వాన్ చేతిలో క్లీన్‌బౌల్డ్ అయ్యి పెవిలియన్ బాట పట్టాడు. ఇలా కోహ్లీ వికెట్ తీయడం వల్ల రైల్వేస్? ప్లేయర్? హిమాన్షు సంఘ్వాన్ ఒక్కసారిగా పాపులరైపోయాడు. తను అతడ్ని ఔట్? చేసిన తీరు గురించి క్రీడాభిమానులు నెట్టింట తెగ మాట్లాడుకుంటున్నారు. అయితే, విరాట్? వికెట్?ను ఎలా తీయాలన్న విషయాన్ని తమ జట్టు బస్సు డ్రైవర్ వివరించారని పేర్కొన్నాడు. అతడు 5వ స్టంప్‌లైన్‌లో బౌలింగ్ చేయాలని సూచించినట్లు పేర్కొన్నాడు. అయితే బస్సు డ్రైవర్ ఇలా చెప్పడం చూసి తను ఒక్కసారిగా షాకయ్యారని కోహ్లీ బలహీనతలపైనే కాకుండా తన బలాలపై దృష్టిపెట్టి బౌలింగ్ చేసినట్లు హిమాన్షు వివరించాడు. కోహ్లీ కొంతకాలంగా ఆఫ్‌సైడ్ ఆవల పడిన బంతులను ఆడటంలో ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలిసిందే. "ఈ మ్యాచ్‌కు ముందు దిల్లీ జట్టులో విరాట్? కోహ్లీ, రిషభ్ పంత్ ఆడుతున్నారని మాకు చెప్పారు. అయితే ఈ మ్యాచ్?లో పంత్ ఆడలేదు. అంతేకాకుండా మ్యాచ్? లైవ్? టెలికాస్ట్ అవుతోందని కూడా ఆ టైమ్?లో మాకు తెలీదు. తర్వాతనే మాకు అసలు విషయం తెలిసింది. రైల్వేస్ పేస్ టీమ్? బాధ్యతలు నేను తీసుకున్నాను. క్రమశిక్షణతో బౌలింగ్ చేయాలని మాకు కోచ్‌లు ఎప్పుడో సూచించారు. ఇక కోహ్లీ వికెట్?ను నేనే తీస్తానని టీమ్?లోని ప్రతిఒక్కరూ చెప్పారు. అయితే మా బస్సు డ్రైవర్ కూడా కోహ్లీకి నాలుగు లేదా ఐదో స్టంప్ లైన్‌లోనే బౌలింగ్ చేయాలని సూచించాడు. కానీ, నాపై నాకు పూర్తి నమ్మకం ఉంది. అవతలి వాళ్ల బలహీనతలపైన కాకుండా నా బలంపై నేను ఫోకస్? చేయాలనుకున్నాను. అలాగే బౌలింగ్ చేసి మరీ కోహ్లీని ఔట్ చేశాను" అని సంఘ్వాన్ పేర్కొన్నాడు. " నేను విరాట్?ను ఔట్ చేయడానికి స్పెషల్?గా ఏం ప్లాన్ చేయలేదు. ఇన్నింగ్స్ అయిపోయిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్తున్న టైమ్?లో కోహ్లీని కలిపి మాట్లాడాను. ఆయన నన్ను బాగా బౌలింగ్ చేశావని కోహ్లీ అభినందించారు. లంచ్ బ్రేక్‌లో ఫొటోలు దిగుతానని చెప్పాను. అందుకే తనను ఔట్ చేసిన బంతి తీసుకొని మరీ దిల్లీ డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీతో ఫొటో దిగాను" అని హిమాన్షు కోహ్లీ ఔట్? గురించి చెప్పుకొచ్చాడు.

## భారత ఆటగాళ్లు ప్రతి వ్యూహంతో దాడి చేయాలి

**భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్**

ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన టీ20 సిరీస్ ను 4-1తో టీమిండియా గెలిచిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ ను విశ్లేషించిన భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్.. తనదైన శైలిలో వివరణ ఇచ్చాడు. భారత బ్యాటింగ్ ఆర్డర్లో కొన్ని తప్పులు దొర్లాయని వాటిని సరి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. ముఖ్యంగా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, ఓపెనర్ సంజూ శాంసన్ పదే పదే విఫలం కావడంపై ఆందోళన వ్యక్తం చేశాడు. వీరిద్దరూ ఈ టోర్నీలో ఘోరంగా విఫలమయ్యారు. సంజూ కేవలం 51 పరుగులు మాత్రమే చేయగా, సూర్య కుమారు యాదవ్ 28 రన్స్ బాదాడు. ప్రత్యర్థులు వీరి వీక్నెస్ కనిపెట్టి ఔట్ చేస్తున్నారని, దీని నుంచి వీరు బయటపడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించాడు. ఈ సిరీస్ లో శాంసన్ ను షార్ట్ బాల్ ద్వారా, సూర్యను లెగ్ స్టంప్ పై పికప్ షాట్ ద్వారా ఇంగ్లీష్ బౌలర్లు ఔట్ చేశారు. పదే పదే ఒకే తరహాలో ఔట్ అవుతూ అభిమానులకు కూడా చిరాకు తెచ్చారు. ఈ నేపథ్యంలో దీనిపై అశ్విన్ స్పందించాడు. ప్రత్యర్థులు కవ్వించే బంతులు విసురుతున్నప్పుడు, కాస్త సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నాడు. అలాగే వాళ్లు మైండ్ గేమ్ ఆడుతున్నప్పుడు, మన బ్యాటర్లు కూడా ప్రతి వ్యూహంతో దాడి చేయాలని సూచించాడు. ఈ సిరీస్ లో ఈ ఇద్దరు బ్యాటర్లను చూసినప్పుడు తనకు రజనీ కాంత్ సినిమా గుర్తుకు వచ్చిందని సరదాగా వ్యాఖ్యానించాడు. తమిళ సినిమా తల్లు మల్లు అనే సినిమాలో హీరో వ్యవహరించిన మాదరిగానే వీళు కూడా క్రికెట్ ఆడారని సరదాగా వ్యాఖ్యానించాడు. ఏదేమైనా ఇన్నాళ్లుగా పుల్ షాట్, పికప్ షాట్.. సంజూ, సూర్యల బలంగా ఉండేదని, దీనిని ఇప్పుడు బలహీనగా మార్చారని ఇంగ్లీష్ బౌలర్లని ప్రశంసించాడు. షార్ట్ బాల్ ను ఎదుర్కునేందుకు సంజూ కఠినమైన ప్రాక్టీస్ చేశాడని అశ్విన్ చెప్పుకొచ్చాడు. తనకున్న సమాచారం ప్రకారం తను ప్లాస్టిక్ బంతితో ఆడటం, స్టాన్స్ మార్చుకుని మరీ సిద్ధమయ్యాడని, అయినా ఫలితం దక్కలేదని పేర్కొన్నాడు. ఏదేమైనా వీళ్లు ఈ వైఫల్యాల బాట నుంచి బయటకు రావాల్సిన అవసరం ఉండేదని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఇద్దరి ఆటగాళ్లపై సోషల్ మీడియాలో భారత అభిమానులు జోకులు పేలుస్తున్నారు. భారత్ సిరీస్ గెలిచింది కాబట్టి సరిపోయిందని లేకపోతే వీరిద్దరి ప్లేస్ పై సందేహాలు వచ్చేవని ఫైరయ్యారు. చెత్త ఆటతీరుతో ఆరంభంలోనే వికెట్లు చేజార్చుకుంటున్నారని విమర్శించారు. ముఖ్యంగా గతేడాది కెప్టెన్ గా ఎంపికయ్యాక సూర్య.. ఒక గొప్ప ఇన్నింగ్స్ కూడా ఆడలేక పోయాడని, యువ ఆటగాళ్లు కష్టపడి కప్పులు సాధిస్తుంటే, తను కెప్టెన్ గా దాన్ని ఆస్వాదిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ఈ ఇద్దరు ఆటగాళ్లు కేవలం టీ20లకే పరిమితమవడంతో మళ్లీ వచ్చే అంతర్జాతీయ మ్యాచ్ ఆగస్టులో జరుగనుంది. బంగ్లాదేశ్ గడ్డపై భారత్ టీ20 సిరీస్ ఆడనుంది. అప్పటికల్లా బాగా ప్రాక్టీస్ చేసి గాడిలోకి రావాలని కోరుకుంటున్నారు.

## ఆటగాళ్లు చాలా కాలం నుంచి కలిసి క్రికెట్ ఆడుతున్నారు

**సవాళ్లను అధిగమించడానికి టీమిండియా సిద్ధంగా ఉంది**

**ఫలితాలు అనుకూలంగా మారితే పరిస్థితులు మారుతాయి**

**డ్రెస్సింగ్ రూమ్ రూమర్స్‌పై గంభీర్ కీలక వ్యాఖ్యలు**

బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో టీమ్?ఇండియా డ్రెస్సింగ్ రూమ్?లో ఉద్రిక్త వాతావరణం నెలకొందని గతంలో వార్తలు వచ్చాయి. సెలక్షన్ కమిటీ, కెప్టెన్ రోహిత్ శర్మతో హెచ్ కోచ్ గంభీర్?కు విభేదాలు వచ్చినట్లు ఊహాగానాలు వెలువడ్డాయి. బోర్డర్- గావస్కర్ ట్రోఫీని టీమ్ ఇండియా ఓడిపోవడం వల్ల ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లైంది. అయితే ఇంగ్లాండ్?తో జరిగిన ఐదో టీ20లో టీమ్ ఇండియా గెలిచిన అనంతరం గంభీర్ ఈ విషయల గురించి క్లారిటీ ఇచ్చారు. "టీమ్?ఇండియా ఆటగాళ్లు చాలా కాలం నుంచి కలిసి క్రికెట్ ఆడుతున్నారు. నెల క్రితం టీమ్?ఇండియా గురించి రెండు పుకార్లు వచ్చాయి. భారత క్రికెట్ అంటే అదే. పరిస్థితులు బాగాలేనప్పుడు డ్రెస్సింగ్ రూమ్?లో జరిగే చాలా విషయాలు బయటకు వస్తాయి. ఫలితాలు అనుకూలంగా మారితే పరిస్థితులు మారుతాయి." అని గంభీర్ వ్యాఖ్యానించాడు. హై-రిస్క్, హై -రివార్డ్ విధానాన్ని అనుసరించి టీ20 మ్యాచ్ ల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి తమ జట్టు సిద్ధంగా ఉందని టీమ్?ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. ప్రస్తుతం టీ20 ఫార్మాట్ లో క్రమం తప్పకుండా 250-260 రన్స్ సాధించడమే తమ లక్ష్యమని తెలిపాడు. ఈ ఆటలో తాము ఓడిపోతామని భయపడకూడదని అనుకుంటున్నామని పేర్కొన్నాడు. "మేం హై-రిస్క్, హై -రివార్డ్ క్రికెట్ ఆడాలనుకుంటున్నాం. మా టీమ్ లోని ప్లేయర్లు దీన్ని బాగా ఒంటపట్టించుకున్నారు. మేం క్రమం తప్పకుండా 250-260 రన్స్ చేయాలని భావిస్తున్నాము. అలా చేసే ప్రయత్నంలో మా జట్టు కొన్నిసార్లు 120-130 స్కోర్లకే ఆలౌట్ అయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. టీ20 క్రికెట్ అంటే ఇదే. మనం అలాంటి హై-రిస్క్ క్రికెట్ ఆడకపోతే పెద్ద టోర్నీల్లో విజయాలు దక్కవు. " అని హెడ్ కోచ్ గంభీర్ వ్యాఖ్యానించాడు. మరోవైపు టీమ్?ఇండియా సరైన మార్గంలోనే ఉందని తాను అనుకుంటున్నానట్లు గంభీర్ తెలిపాడు. మెగా టోర్నీల్లోనూ ఇలాంటి నిర్భయమైన ఆటను కొనసాగించాలని అభిప్రాయపడ్డాడు. ఏదైనా కోల్పోతామని అస్సలు భయపడకూడదని వ్యాఖ్యానించాడు. అలాగే ఐదో టీ20 సెంచరీ బాదిన అభిషేక్ శర్మపై గౌతమ్ గంభీర్ ప్రసంసలు కురిపించాడు.



## గుకేశ్‌పై 2-1తో టై బ్రేక్‌లో ప్రజ్ఞానంద విజయం

**టాటా స్టీల్ చెస్ మాస్టర్ టోర్నీ ప్రజ్ఞానంద కైవసం**

ప్రతిష్టాత్మక టాటా స్టీల్ చెస్ మాస్టర్ టోర్నీని ప్రజ్ఞానంద కైవసం చేసుకున్నాడు. తాజాగా జరిగిన పోటీలో ప్రపంచ చాంపియన్ గుకేశ్ పై 2-1తో టై బ్రేక్ లో విజయం సాధించాడు. దీంతో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఈ టోర్నీ గెలిచిన భారతీయునిగా రికార్డుల్లోకి ఎక్కాడు. ఇటీవలే ప్రపంచ చాంపియన్షిష్ గెలిచిన గుకేశ్.. ఈ టోర్నీలో మాత్రం సత్తా చాటలేకపోయాడు. నిజానికి లీగ్ దశ ముగిసేసరికి ఇరువురు 8.5 పాయింట్లతో టాప్ ప్లేస్ లో నిలిచారు. దీంతో ఇరువురి మధ్య టై బ్రేక్ అనివార్యమైంది. అంతకుముందు తమ చివరి గేమ్ అయిన 13వ గేమ్ లో ప్రజ్ఞానంద, గుకేశ్ ఓడిపోయారు. తెలుగు ప్లేయర్ అర్జున్ ఎరిగైసి చేతిలో గుకేశ్, జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ చేతిలో ప్రజ్ఞానంద పరాజయం పాలయ్యారు. ప్రజ్ఞానంద, గుకేశ్ టాప్ లో ఉండటంతో ఇరువురి మధ్య విజేతను తేల్చడానికి టై బ్రేక్ ను నిర్వహించారు. ఇక టైబ్రేక్ లో ఇరువురు ప్లేయర్లు సర్వశక్తులు ఒడ్డి పోరాడారు. అయితే చకచకా పావులు కదిపిన ప్రజ్ఞానంద తొలి గేమ్ ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో గేమ్ లో తేరుకున్న గుకేశ్.. కీలకదశలో సత్తా చాటి మ్యాచ్ ను సమం చేశాడు. మ్యాచ్ ను నిర్ణయించే మూడో గేమ్ లో కీలకదశలో గుకేశ్ తడబడటంతో ప్రజ్ఞానందకు విజయం ఖాయమైంది. దీంతో తొలిసారి ఈ టైటిల్ ను ప్రజ్ఞానంద గెలిచాడు. గతంలో 2003, 2004, 2006లో మూడుసార్లు ఆనంద్ ఈ టోర్నీని గెలిచాడు. అంతకుముందు హూగేవెన్స్ టోర్నీని కూడా 1989, 1998లో ఆనంద్ గెలిచాడు. మ్యాచ్ గెలిచాక ప్రజ్ఞానంద ఆనందం వ్యక్తం చేశాడు. 13వ గేమ్ లో విన్సెంట్ పై స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించలేకపోయానని పేర్కొన్నాడు. అయితే గుకేశ్ ను ఓడించి, తనకు టై బ్రేక్ లో అవకాశం కల్పించిన తెలుగు ప్లేయర్ అర్జున్ కు ఈ సందర్భంగా ప్రజ్ఞానంద థాంక్స్ చెప్పాడు. ఎట్టకేలకు ఈ టోర్నీని గెలుపొందడం సంతోషంగా ఉందని 19 ఏళ్ల ప్రజ్ఞానంద పేర్కొన్నాడు. నిజానికి ఈ టోర్నీని గెలవాలని బలంగా భావించానని, అయితే ఈక్రమంలో ఒత్తిడికి గురికాలేదని చెప్పుకొచ్చాడు. ఇక చెస్ మాస్టర్స్ టోర్నీలో ఓడిపోవడంతో గుకేశ్ భావోద్వేగానికి గురయ్యాడు. చిన్నపిల్లాడిలా కన్నీళ్లు పెట్టుకున్నాడు. తాజాగా ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి ఈ టోర్నీలో వరుసగా రెండో సారి టై బ్రేకర్ లో ఓడిపోయాడు. గతేడాది చైనాకు చెందిన వీ యీ తో టాప్ ప్లేస్ లో నిలవడంతో ఇద్దరి మధ్య టైబ్రేకర్ నిర్వహించారు. అందులో కూడా గుకేశ్ పరాజయం పాలయ్యాడు. ఇటీవలే ప్రపంచ చెస్ చాంపియన్షిప్ గెలుచుకుని టాక్ ఆఫ్ ద టౌన్ గా మారిన గుకేశ్ కు ఈ టోర్నీ మాత్రం అందని ద్రాక్ష పుల్లన అన్న చందంగా మారింది.

## జాక్వెస్ కల్లీస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్

**ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్**



ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెటర్ ఎవరా? అని ప్రశ్నిస్తే ఎక్కువ మంది టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరు చెబుతారు. ఇంకొందరు విరాట్ కోహ్లీ, వీవీ రిచర్డ్స్, గ్యారీ సోబర్స్, ముత్తయ్య మురళీధరన్ వంటి దిగ్గజాల పేర్లను సూచిస్తారు. కానీ, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రం కొత్త పేరును సూచించాడు. సౌతాఫ్రికా దిగ్గజ ఆల్‌రౌండర్ జాక్వెస్ కల్లీస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్ అని పేర్కొన్నాడు. 'జాక్వెస్ కల్లిస్ ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రికెటర్. మిగతా వారి గురించి నాకు తెలియదు. నా దృష్టిలో మాత్రం కల్లిస్ అత్యుత్తమ క్రికెటర్. టెస్ట్‌ల్లో 13 వేల పరుగులతో పాటు 45 సెంచరీలు, 300 వికెట్లు తీసాడు. మిగతా వారంతా తమ కెరీర్‌లో బ్యాటింగ్ లేదా బౌలింగ్‌లో మాత్రమే అత్యుత్తమ గణంకాలు నమోదు చేశారు. కానీ కల్లిస్‌లా అత్యుత్తమ ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చలేదు. కల్లిస్ ఫీల్డింగ్ కూడా అసాధారణం. స్లిప్స్‌లో అతను అసాధారణ ఫీల్డర్. కానీ అతనికి రావాల్సిన గుర్తింపు రాలేదు. ఎందుకంటే కల్లిస్ వ్యక్తిత్వం భిన్నంగా ఉంటుంది. అతను ఎక్కువగా మాట్లాడాడు. దాంతో అతన్ని మీడియా ఎక్కువగా హైలైట్ చేయలేదు.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. జాక్వస్ కల్లిస్ 19 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌లో సౌతాఫ్రికా తరఫున 166 టెస్ట్‌లు, 328 వన్డేలు ఆడాడు. టెస్ట్‌ల్లో 13289 పరుగులు చేశాడు. టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో సచిన్(15,291), రికీ పాంటింగ్(13,378) తర్వాతి స్థానంలో నిలిచాడు. వన్డేల్లోనూ 11,579 పరుగులు నమోదు చేశాడు. 519 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 338 క్యాచ్‌లు అందుకున్నాడు.

## 9000 పరుగులు పూర్తి చేసిన ఆండ్రీ రస్సెల్

ప్రస్తుతం, టెస్ట్, వన్డేల కంటే ఎక్కువ టీ20 క్రికెట్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు కూడా ఈ ఫార్మాట్ చూడటానికి ఇష్టపడుతున్నారు. అందుకే ఇప్పుడు చాలా దేశాలలో ప్రైవేట్ టీ20 టోర్నమెంట్లు జరుగుతున్నాయి. టీ20 క్రికెట్‌లో ఒకదాని తర్వాత ఒకటి భారీ రికార్డులు నమోదవడానికి ఇది కూడా ఒక పెద్ద కారణం. ఇటీవల కేకేఆర్ స్టార్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ తన పేరు మీద ఒక భారీ రికార్డును నమోదు చేసుకున్నాడు. నిజానికి, టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా రస్సెల్ నిలిచాడు. దుబాయ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టీ20 లీగ్‌లోని 27వ మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతను ఈ ఘనతను సాధించాడు. టీ20 క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 9 వేల పరుగులు పూర్తి చేసిన వారిలో ఆండ్రీ రస్సెల్ ముందంజలో ఉన్నాడు. ఈ మైలురాయిని సాధించడానికి ఈ తుఫాన్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 5321 బంతులను ఎదుర్కొన్నాడు. రస్సెల్ ఇప్పటివరకు ఆడిన 538 టీ20 మ్యాచ్‌ల్లో 26 కంటే ఎక్కువ సగటుతో 9008 పరుగులు చేశాడు. ఇందులో అతను 2 సెంచరీలు, 21 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మాక్స్‌వెల్ రెండవ స్థానంలో ఉన్నాడు. మాక్స్వెల్ టీ20 ఫార్మాట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచాడు. అతను ప్రపంచవ్యాప్తంగా వివిధ టీ20 లీగ్‌లలో నిరంతరం ఆడుతున్నాడు. టీ20 క్రికెట్‌లో 9000 పరుగుల మైలురాయిని దాటడానికి మాక్స్‌వెల్ 5915 బంతులు తీసుకున్నాడు. మాక్స్వెల్ ఇప్పటివరకు ఆడిన 459 మ్యాచ్‌ల్లో 10 వేలకు పైగా పరుగులు సాధించాడు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పెళ్లి పీటలెక్కనున్న పార్వతి నాయర్

మలయాళ ప్రముఖ హీరోయిన్ పార్వతి నాయర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనుంది. ఓ వ్యాపార వేత్తతో కలిసి ఆమె ఏడడుగులు నడవనుంది. చెన్నైకి చెందిన వ్యాపారవేత్త ఆశ్రిత్ అశోక్ తో ప్రేమలో ఉన్న ఆమె త్వరలోనే ఏడడుగులు వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు తమ నిశ్చితార్థం జరిగినట్లు సోషల్ మీడియాలో ఫొటోలను కూడా షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పార్వతి నాయర్- అశోక్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'మైసూర్ శాండల్' సోప్ బ్రాండ్ అంబాసిడర్‌గా పార్వతి నాయర్ పేరు మార్మోగిపోయింది. ఇప్పటి వరకు సుమారు 30కి పైగా చిత్రాల్లో నటించింది అందాల తార. తెలుగులో న్యాచురల్ స్టార్ నాని నటించిన జెండాపై కపిరాజు సినిమాలో పార్వతి నాయర్ పాత్రలో మెప్పించింది. గతేడాది విజయ్ నటించిన ది గోట్ చిత్రంలోనూ ఓ కీలక పాత్రలో మెరిసింది అందాల తార.





## కుష్బూకు గాయం

ప్రముఖ సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ తాజాగా గాయాలపాలైంది. ఆమె చేతికి కట్టుతో ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఫోటోని షేర్ చేసిన క్షణాల్లోనే, ఏమైందంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఖుష్బూ తన చేతికి గాయం అయిందన్న విషయాన్ని స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా వెల్లడించింది. అయితే ఆ పోస్టులో గాయం ఎలా అయ్యింది? ఎప్పుడు జరిగింది? అసలేం జరిగింది? అనే విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించకపోవడంతో అభిమానులు టెన్షన్ పడుతున్నారు. కానీ అదే పోస్ట్ లో ఫోటోతో పాటు "అనుకోని గాయాలు మన ప్రయాణాన్ని ఆపాలని చూస్తాయి. కానీ మనం మాత్రం ఆగిపోవద్దు... చిరునవ్వుతో ముందుకు సాగాలి" అంటూ పాజిటివ్ గా రాసుకొచ్చింది. ఖుష్బూ చేసిన ఆ పోస్టులో ఆమె చేతికి కట్టు కట్టి ఉన్నట్టుగా కనిపిస్తోంది. అయితే ఇంతటి గాయమైనప్పటికీ ఖుష్బూ ఏమాత్రం టెన్షన్ పడకుండా, చెదరని చిరునవ్వుతో ధైర్యంగా కనిపిస్తుండడం విశేషం. అయితే ఆమెకు ఈ గాయం ఎలా అయింది ? అన్న విషయం మాత్రం ఇంకా సస్పెన్స్ గా మారింది.



## దూసుకుపోతున్న మీనాక్షిచౌదరి

ఇండస్ట్రీలో చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోయారు. కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది. తెలుగులో వరుస హిట్స్ అందుకుంది. 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది ఈ చిన్నది. గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈసినిమా 450 కోట్లకు వసూల్ చేసింది. ఈ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా చేసింది. మీనాక్షి హిట్ లిస్ట్‌లో చేరిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. బాక్సాఫీస్ దగ్గర రూ. 100 కోట్ల వరకు రాబట్టింది. సంక్రాంతి కానుకగా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది మీనాక్షి సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇలా గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది.

## ఐటెంసాంగ్‌లో శ్రియ

యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది వయ్యారి భామ శ్రియ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం శ్రియ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అడపదడపా సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ఆర్ఆర్ఆర్ సినిమాలో చిన్న రోల్ లో కనిపించింది. ఇక ఇప్పుడు భర్త కూతురితో సమయాన్ని గడుపుతుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. హాట్ హాట్ ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో విదేశాల్లో గడుపుతోంది. ఇదిలా ఉంటే శ్రియ ఫామ్‌లో ఉన్నప్పుడు హీరోయిన్ గా చేస్తూనే స్పెషల్ సాంగ్స్ లోనూ మెరిసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి శ్రియ స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఓ స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు తమిళ్ టాప్ హీరో సూర్య. సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్ లో విడుదల కానుంది. మే నెలలో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.